హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 09-05-2025 సమయం 20.20 గంటలు

ముఖ్యాంశాలు

1. మన దేశంలో ప్రార్ధనా స్థలాలపై దాడి చేయలేదని పాకిస్తాన్ అబద్దాలు చెబుతోందని విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్రీ విమర్శించారు.

2. నిన్న రాత్రి కశ్మీర్ లోని లేహ్ నుండి సిర్‌క్రీక్ వరకు 36 ప్రదేశాలలో పాకిస్తాన్ దాదాపు 400 డ్రోన్‌లను ఉపయోగించి దాడి చేసిందని, భారత సాయుధ దళాలు ఈ డ్రోన్ లను కూల్చి వేశాయని ఆర్మీ ప్రతినిధి కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు.

3. దేశంలో తగు మొత్తంలో ఆహార నిల్వలు ఉన్నాయని , పౌరులు ఎటువంటి అత్యవసర పరిస్థితి వచ్చినా ఆందోళన చెందవలసిన అవసరం లేదని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు.

4. కొత్త ఢిల్లీలో ఈరోజు జరిగిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారుల సమావేశంలో ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా అత్యవసర ఆరోగ్య వ్యవస్థల సంసిద్ధతను సమీక్షించారు.

**MEA - VIKRAM MISRI:**

మన దేశంలో ప్రార్థనా స్థలాలపై దాడి చేయలేదని పాకిస్తాన్ అబద్ధాలు చెబుతోందని భారత విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్రీ విమర్శించారు. మతాల మధ్య సామరస్యాన్ని చెడగొట్టి, విద్వేషాలు రెచ్చగొట్టేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

SOUND BITE

**NSD**

## MEA -SPL BRIEFING

నిన్న రాత్రి కశ్మీర్ లోని లేహ్ నుండి సిర్‌క్రీక్ వరకు 36 చోట్ల పాకిస్తాన్ దాదాపు 400 డ్రోన్‌లను ఉపయోగించి దాడి చేసిందని, భారత సాయుధ దళాలు ఈ డ్రోన్ లను కూల్చి వేశాయని ఆర్మీ ప్రతినిధి కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ... దేశ పశ్చిమ ప్రాంతంలో పాకిస్తాన్ సైన్యం సరిహద్దును ఉల్లంఘించి మౌలిక సదుపాయాల పై డ్రోన్ల ప్రయోగం చేసిందని తెలిపారు . నియంత్రణ రేఖ వెంబడి భారీ ఆయుధాలతో దాడికి దిగిందని సోఫియా ఖురేషి తెలుపుతూ...

**[S/B- SOFIA]**

పాకిస్తాన్ పెద్ద ఎత్తున వైమానిక చొరబాట్లు జరిపి మన దేశ వైమానిక, రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచారాన్ని తెలుసుకునే ప్రయత్నం చేసిందని తెలిపారు. ఆ దేశ డ్రోన్‌ల శిథిలాల ఫోరెన్సిక్ దర్యాప్తు జరుగుతోందని, అవి టర్కిష్ అసిస్‌గార్డ్ సోంగర్ డ్రోన్‌లని ప్రాథమిక సమాచారం బట్టి తెలుస్తోందని కూడా సోఫియా ఖురేషి తెలిపారు . కాగా, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ... పాకిస్తాన్ దాడికి ప్రతిస్పందనగా , ఆ దేశం లోని నాలుగు వైమానిక రక్షణ స్థావరాలపై మన దేశం సాయుధ డ్రోన్‌లను ప్రయోగించగా, వాటిలో ఒకటి AD రాడార్‌ను నాశనం చేయగలిగిందని తెలియజేశారు. పాకిస్తాన్ కూడా భారీ క్యాలిబర్ ఆర్టిలరీ తుపాకులు, సాయుధ డ్రోన్‌లను ఉపయోగించి నియంత్రణ రేఖ వెంబడి ఫిరంగి దాడులకు పాల్పడిందని, దీని ఫలితంగా భారత సైనిక సిబ్బందికి కొంత నష్టం జరిగిందని, కొందరు

గాయపడ్డారని తెలిపారు.మన దేశ ప్రతీకార దాడుల్లో పాకిస్తాన్ సైన్యం భారీగా నష్టపోయిందని వ్యోమికా సింగ్ తెలుపుతూ...

**[S/B- వ్యోమికా సింగ్]**

NSD

**EVE DEFENCE-HOME MEETING**

పశ్చిమ సరిహద్దులో భద్రతా పరిస్థితి , భారత సాయుధ దళాల కార్యాచరణ సంసిద్ధతను సమీక్షించడానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు న్యూఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్ అనిల్ చౌహాన్ , ఆర్మీ ప్రధానాధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది , వైమానికదళ ప్రధానాధికారి మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్, నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రక్షణ కార్యదర్శి ఆర్‌కె సింగ్ కూడా పాల్గొన్నారు. ఇలా ఉండగా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా సరిహద్దు భద్రతా దళం BSF, కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సిఐఎస్ఎఫ్, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బిసిఎఎస్) డైరెక్టర్ జనరల్‌లతో సమావేశం నిర్వహించారు.

NSD

**SHIVRAJ JOSHI FOOD:**

దేశంలో తగు మొత్తంలో ఆహార నిల్వలు ఉన్నాయని , పౌరులు ఎటువంటి అత్యవసర పరిస్థితి వచ్చినా ఆందోళన చెందవలసిన అవసరం లేదని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. ఈ ఏడాది పంట దిగుబడి పుష్కలంగా ఉందని , రానున్న పంటలకు కూడా పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలో ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ కేంద్రమంత్రి ఈ విషయం చెప్పారు.

SOUND BITE

ఇదిలా ఉండగా అక్రమంగా ఆహార ధాన్యాలు నిల్వ చేసే వారిని నిత్యావసర వస్తువుల చట్టం కింద శిక్షిస్తామని వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి హెచ్చరించారు.

NSD

**HEALTH – MEETING**

కొత్త ఢిల్లీలో ఈరోజు జరిగిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారుల సమావేశంలో ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా అత్యవసర ఆరోగ్య వ్యవస్థల సంసిద్ధతను సమీక్షించారు. దేశ వ్యాప్తంగా ఆరోగ్య వ్యవస్థలు , వనరులను బలోపేతం చేయడానికి తీసుకున్న అత్యవసర , సమగ్ర చర్యల గురించి నడ్డాకు అధికారులు వివరించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని, తగినంత రక్తం, ఆక్సిజన్, ట్రామా కేర్ కిట్‌ల సరఫరా , ఇతరత్రా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆసుపత్రులు, వైద్య సంస్థలకు మంత్రి సూచించారు. న్యూఢిల్లీలోని ఎయిమ్స్, ఇతర కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రులు వైద్యులు , నర్సులను సిద్ధంగా ఉంచాయి. అవసరమైన వైద్య సామాగ్రిని సమకూర్చాయి. అత్యవసర ప్రతిస్పందన నెట్‌వర్క్‌లను బలోపేతం చేయడానికి రాష్ట్ర , జిల్లా పరిపాలన , సాయుధ దళాలు, వైద్యుల ప్రాంతీయ సంఘాలు, ప్రైవేట్ రంగ ఆసుపత్రులతో సమన్వయం చేసుకోవాలని ఆసుపత్రులకు మంత్రి సూచించారు.

NSD

**DEFENCE MEDIA ADVISORY:**

రక్షణ, సైనిక చర్యలు, భద్రతా దళాల మోహరింపులకు సంబంధించి ప్రత్యక్ష ప్రసారాలు రియల్ టైం రిపోర్టింగ్ జరపరాదని కేంద్ర ప్రభుత్వం మీడియా ఛానళ్ళు, డిజిటల్ ఛానళ్ళు, వ్యక్తులకు హెచ్చరిక చేసింది. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అంతకు ముందు జారీ చేసిన సూచనను ఉటంకిస్తూ రక్షణ మంత్రిత్వ శాఖ అటువంటి సున్నితమైన సమాచారం బహిరంగం చేయడం వల్ల సైనిక చర్య సమర్థత దెబ్బతిని ప్రాణాలకు ముప్పు వాటిల్లవచ్చునని

హెచ్చరించింది గతంలో కార్గిల్ యుద్ధం , ముంబై ఉగ్రవాద దాడులు , కందహార్ హైజాకింగ్ ఘటనల సమయాల్లో తొందరపడి రిపోర్టింగ్ చేయడం వల్ల అసత్యపు వార్తలు ప్రచారం కావడం వల్ల జరిగిన నష్టం రుజువైందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

NSD

**FILM INDUSTRY-OPERATION SINDOOR**

ఆపరేషన్ సిందూర్ నేపధ్యంలో భారతీయ చలనచిత్ర నటులు భారత సాయుధ దళాలకు మద్దతు తెలిపారు. అక్షయ్ కుమార్, దీపికా పదుకొనే, రజనీకాంత్, అలియా భట్, అల్లు అర్జున్, విక్కీ కౌశల్, కంగనా రనౌత్, కత్రినా కైఫ్, శ్రద్ధా కపూర్, మోహన్ లాల్, ఆర్. మాధవన్, సమంతా ప్రభు, రణవీర్ సింగ్ వంటి కళాకారులు సాయుధ దళాల అంకితభావం, వారి సేవకు గౌరవంగా, సంఘీభావ సందేశాలను పంపారు.

NSD

## WORLD BANK- INDUS WATER

సింధు జలాల ఒప్పందం రద్దును ఉపసంహరించడంలో ప్రపంచ బ్యాంకు పాత్ర వహిస్తుందని మీడియాలో వస్తున్న ఊహాగానాలను ఆ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా ఖండించారు. తమ బ్యాంకు కేవలం రుణాలిచ్చే ఒక వితరణ పాత్రను మాత్రమే పోషిస్తుందని అన్నారు. ప్రపంచ బ్యాంకు కు జోక్యం ఉందంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని అవి వట్టి ఊహాగానాలు మాత్రమే అని బంగా స్పష్టం చేశారు. ఫెసిలిటేటర్ కంటే ప్రపంచ బ్యాంకుకు వేరే పాత్ర లేదని ఆయన అన్నారు.

NSD

## PM- MAHARANA PRATAP:

మహారాణ ప్రతాప్ జయంతి సందర్భంగా ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోది ఆయనకు నివాళి అర్పించారు. మాతృభూమి ఆత్మ గౌరవం కాపాడేందుకు అసమాన సాహసం కనబరచిన అమర వీరుడు మహారాణా ప్రతాప్ అని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. ఆయన జీవిత

గాథ, ఆయన శౌర్యం దేశ ప్రజలకు ఎన్నటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ప్రధానమంత్రి అన్నారు.

NSD

**GAURAV EP-I 09/05/2025**

**MEA -SPL BRIEFING**

Pakistan had attempted infiltration at 36 locations from Leh to Sircreek last night by using around 400 drones. Indian armed forces shot down many of these drones using kinetic and non-kinetic means. In a special briefing in New Delhi Colonel Sofiya Qureshi of Indian Army said that Pakistani army violated Indian airspace several times over the entire western border with the intention of targeting military infrastructure. She said, not only this, they also fired heavy caliber weapons along the Line of Control. She added that the purpose of such large-scale aerial intrusions was to test air defence systems and collect intelligence. She added that Forensic investigation of the wreckage of the drones is being done and initial reports suggest that they are Turkish Asisguard Songar drones.

Wing Commander Vyomika Singh informed that in response to the Pakistani attack, Indian armed drones were launched at four air defence sites in Pakistan and one of the drones was able to destroy AD radar. She said, Pakistan also carried out artillery shelling across the line of control using heavy-calibre artillery guns and armed drones which resulted in some losses and injuries to Indian army personnel. She added that Pakistan army also suffered major losses in Indian retaliatory fire.

**<><> Suparna / Anand 1802 HRS**

**GAURAV EP-I 09.05.2025**

**FILM INDUSTRY-OPERATION SINDOOR**

The Indian film fraternity stands united in support of the Indian Armed Forces during Operation Sindoor. Artists including Akshay Kumar, Deepika Padukone, Rajinikanth, Alia Bhatt, Allu Arjun, Vicky Kaushal, Kangana Ranaut, Katrina Kaif, Shraddha Kapoor, Mohanlal, R. Madhavan, Samantha Prabhu, and Ranveer Singh have extended their support by sharing messages of respect and encouragement for the armed forces’ dedication and service. The continued support from the entertainment community highlights a shared commitment to national unity and a collective respect for those serving on the frontlines.

**<><>PRIYA/1707HRS**

**GAURAV EP-1 09/05/2025**

**EVE DEFENCE-HOME MEETING**

Defence Minister Rajnath Singh today chaired a high-level meeting in New Delhi to review the security situation along the western border and operational preparedness of the Indian Armed Forces. The meeting was attended by Chief of Defence Staff General Anil Chauhan, Army Chief General Upendra Dwivedi, Air Chief Marshal Amarpreet Singh and Navy Chief Admiral Dinesh K Tripathi. Defence Secretary RK Singh was also present in the meeting. Meanwhile, Union Home Minister Amit Shah **also held a meeting** with Director Generals of Border Security Force, CISF and Bureau of Civil Aviation Security (BCAS).

**<><>PALLAVI/DIWAKER/1630 HRS**

**MEDIA CHANNELS**

The Government has asked all media channels, digital platforms and individuals to refrain from live coverage or real-time reporting of defence operations and movement of security forces. In a social media post, the Defence Ministry while citing Information and Broadcasting Ministry's earlier circular said that disclosure of such sensitive and source-based information may jeopardize operational effectiveness and endanger lives. The Ministry cited some past incidents including Kargil War, 26/11 attacks, and the Kandahar hijacking underscoring the risks of premature reporting.

**HEALTH - MEETING**

Union Health Minister J P Nadda today chaired a high-level meeting to review emergency health systems preparedness with senior officers of the Health Ministry. Duirng the meeing held in New Delhi, Mr Nadda was briefed on the urgent and comprehensive measures taken to strengthen Health Systems and Resources across the Country. Hospitals and medical institutions have been advised to ensure availability of essential drugs, adequate supply of blood, oxygen and trauma care kits among others. AIIMS New Delhi and other central government hospitals have mobilised doctors and nurses with supplies for ready deployment. The hospitals have been advised to coordinate with state and district administration, armed forces and regional associations of doctors and private sector hospitals to strengthen the

emergency response networks in a collaborative manner. Health Minister also directed to ensure that all medical emergency response health systems be adequately equipped and functional at all times. He also directed to ensure that ground level linkages with all state governments particularly at the district levels, especially border states, be effectively established to ensure immediate emergency healthcare, if required. He said, Union Health Ministry is closely monitoring the situation and remains committed to ensuring uninterrupted healthcare services and emergency response across all regions.

**GAURAV EP-II 09.05.2025**

**WORLD BANK- INDUS WATER**

World Bank President Ajay Banga dismissed media speculation about the bank's role in resolving the suspension of the Indus Waters Treaty, saying it acts solely as a facilitator. Mr. Banga said, there is a lot of speculation in the media about how the World Bank will step in and fix the problem, but it all bunk. He said that World Bank has no role to play beyond a facilitator.

**JPG/NARGIS//1910 HRS**

**TRIPTI EP-I 09/05/2025**

**PM- MAHARANA PRATAP**

Prime Minister Narendra Modi today hailed the immortal warrior of the country Maharana Pratap on his birth anniversary. In a social media post, Mr. Modi said that the courage and bravery that Maharana Pratap displayed to protect the self-respect of the motherland remains a guiding light for the countrymen. The Prime Minister added that the valiant life of the warrior dedicated to Mother India will always inspire the people of the nation.

**PRIYA/1435**